
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 27 మార్చ్ 2024

# పకడ్బందీగా... పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ






## జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్నికల అధికారులను ఆదేశాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఏ ఆర్ ఓ లు , ఈవీఎం నోడల్ అధికారులు , పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, సహాయ ఎన్నికల ఎక్సపెండెచర్ అధికారులు , అకౌంటింగ్ టీం , ట్రైనింగ్ నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పో స్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

వివరాలు 2లో

# బిఆర్ఎస్ పార్టీ ఒకే ఎజెండా

- ఓటర్లను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.
- కాంగ్రెస్ పార్టీని తప్పకుండా ఓడించాలి.
- ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ పార్టీ

## మాజీ మంత్రి హరీష్ రావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బిఆర్ఎస్ పార్టీ ఒకే ఎజెండా. అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ హక్కులను కాపాడేది కేసిఆర్ ఓటర్లను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. పంటలు ఎండుతుంటే ఢిల్లీ చుట్టూ తిరుగు తున్నాడు ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తున్నాడు. కేసులు పెడుతున్నడు. అని భూతుల పాలన కాదు, భూటకపు పాలన అబద్దాల పాలన చూసి ఓటు వేయిలా వంద రోజుల పాలన ఏముంది. అని అన్నారు. ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయలేదు.

వివరాలు 2లో

## చేన్లు ఎండుతున్నాయి... నీళ్లు ఇవ్వండి

- రైతును ఆదుకునే వారే కరువయ్యారు
- నీళ్లు లేక పొట్టకచ్చిన వరి ఎండిపోతోంది
- వెంకటాయ చెరువు కు నీళ్లు వదిలి పంటలను కాపాడాలి



వివరాలు 4లో

## తమ ఆస్తిలో వాటా అడిగినందుకు చంపుతానని బెదిరింపులు

బెదిరింపులకు పాల్పడిన ఓ కాంగ్రెస్ నేత ప్రాణహాని ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు



వివరాలు 8లో

## ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కోనుగోలు చేయాలి



వివరాలు 2లో

- వరికోతల ప్రకారం సకాలంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.
- నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై కోనుగోలు.
- ధాన్యం కొనుగోలు కేంద్రాలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి
- వానాకాలం పంట సీఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలి
- ధాన్యం కొనుగోలు, త్రాగునీటి సరఫరా పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సూర్య

బుధవారం 27 మార్చ్ 2024

# ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలి




మొదటిపేజీ తరువాయి...

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; యాసంగి 2023-24 ధాన్యాన్ని ప్రణాళిక బద్ధంగా మద్దతు ధర పై కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.అర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు (రెవెన్యూ) తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడ ఎటువంటి ప్రజాప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్రవ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి ఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో,జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మ రావు, డి ఎం హరికృష్ణ, అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి, డి సి ఓ కరుణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఒకే ఎజెండా

మొదటిపేజీ తరువాయి...

15 వేల రైతు బంధు వచ్చిన వాళ్ళు కాంగ్రెస్ కు ఓటు వేయండి, రాని వాళ్ళు బిఆర్ఎస్ కు ఓటు వేయండి.అవ్వా, తాతలు, నేత, గీత కార్మికులకు 4000 పింఛన్ ఇస్తా అని మోసం చేసారు. 200 పింఛన్ 2000 లకు పెంచింది కేసీయార్ 2500 లు ఇస్తా అని అక్కా చెల్లెళ్లకు మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అన్ని వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ 180 మంది రైతులు, 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు.ఒక్కరిని పరామర్శించ లేదు.పార్టీలో చేరికల పై ఉంది మీ ప్రేమ, రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీ రైతులను ముంచిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తప్పకుండా ఓడించాలి.ఇవన్నీ అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ పార్టీ అని చోటే భాయ్, బడే భాయ్ ని పొగడ్తలతో ముంచేతాడు.కలిసి రాలేదని కేజరివాల్ ను అరెస్ట్ చేసారు. కవితను అరెస్ట్ చేసారు.రాహుల్ గాంధీ అరెస్ట్ లను ఖండిస్తే, రేవంత్ మాత్రం కవిత అరెస్ట్ పట్ల కామెంట్స్ చేస్తాడు.అదాని చోర్ అని రాహుల్ గాంధీ అంటే, ఆధాని తో రేవంత్ రెడ్డి దోస్తీ చేస్తాడు.గుజరాత్ మోడల్ ఫెయిల్ అని రాహుల్ అంటే, రేవంత్ గుజరాత్ మోడల్ ను మెచ్చుకుంటాడు రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రినా లేక బిజెపి ముఖ్యమంత్రి నా అని అన్నారు.

# పకడ్బందీగా... పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్నికల అధికారులను ఆదేశాలు

పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్ లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తి చేశారు . జిల్లాలోని మొత్తం 8363 పోలింగ్ విధుల కోసం సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. వారికీ విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్ లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని అదేశించారు.చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి, టీం లు అప్రమత్తంగా ఉండాలి ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలి. ఖిఖిఖీ టీమ్ కు పలు సూచనలు సలహాలు అందించారు. పలు రికార్డ్ లను ,ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని అన్నారు. చెక్ పోస్టు ల వద్ద సి సి కెమెరాలు 24 గంటలు పనిచేయాలని అధికారులను అదేశింశించారు. ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీంలు మెరుగైన పనితీరును కనబర్చాలని ఆమె అన్నారు.

ఎన్నికల అనుమతులు సువిధా తో ఎంతో సులువు.సాధారణ ఎన్నికలు 2024,ఎన్నికల నియమావళి లో బాగంగా వివిధ రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ,పబ్లిక్ మీటింగ్ లు ,ర్యాలీలు , వివిధ ప్రచార వాహనాలు, తాత్కాలిక పార్టీ కార్యాలయా లు, మైక్ లు , లౌడ్ స్పీకర్లు,బ్యారికేడ్స్, హెలికాప్టర్ లాండింగ్, లాంటి అన్ని రకాల అనుమతుల కోసం సువిధా ఆన్ లైన్ పోర్టల్ లో ధరఖస్తు చేసుకోని అనుమతి పొందాలని తెలిపారు. సరైన వివరాలు దరఖస్తులో పొందపరిచిన వివిధ రాజకీయ పార్టీలా,అభ్యర్థుల యొక్క ధరఖస్తు కు కేవలం 48 గంట లో నే అనుమతి పొందడం జరుగుతుందని తెలిపారు. సువిధ ఆన్ లైన్ పోర్టల్ ని జిల్లా ప్రజలు ,వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఉపయోగించుకోవలన్నరు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి.సి-విజిల్ యాప్ ప్రతి పౌరుడు ఆయుధం ఓటర్ లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని అన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్గా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలి.యువత సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘన లను తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంటాయి. సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## డయల్ 1950 టోల్ ఫ్రీ ..

వివిధ రాజకీయ పార్టీలు , లేదా అభ్యర్థులు చేసే ప్రలోభాలు నగదు ,మద్యం, చీరలు,వస్తువుల లాంటి సంబందించిన పిర్యాదులను 1950 టోల్ ఫ్రీ కి ఫోన్ లో సమాచారం ఇవ్వలని, 24 గంటలు అందుబాటులో ఉంటదని ,ప్రజలు సంప్రదించాలని తెలిపారు.రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలి.ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎం.సీ.ఎం.సీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటన ప్రసారం చేయడం సంబంధిత ,అభ్యర్థిప్రచార వ్యాయం లో లెక్కించడం ,సోషల్ మీడియాలో అభ్యర్థు లు రాజకీయపార్టీల ప్రకటన వంటి వాటిని సకాలంలో ఆమోది స్తూ మంజూరు చేయాలని సూచించారు శాటి లైట్ చానల్స్ లో వచ్చే వార్తలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని అన్నారు .

వార్తా పత్రికలు, ఈ పేపర్లు ,టెలివిజన్ ఛానళ్లు ,స్థానిక కేబుల్ నెట్వర్కు, సోషల్ మీడియా ,మూవీహౌస్ లు సంక్షిప్త సందేశాలు ఇతర ఆడియో వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలు ఎంసిఎంసి నుండి ముందస్తు పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.

జిల్లాలో ఎన్నికలు నిస్పక్షపాతంగా సజావుగా నిర్వహించేందుకు మీడియా సహకారం అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రకటనలు ప్రసారం చేయవద్దని అట్టి వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు . పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటన పరిశీలించి పేడ్ న్యూస్ పరిశీలనకై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎం సి ఎం సి మీడియా సెంటర్ ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశనికి అదనపు కలెక్టర్ లు మాధురి , చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజారాణి, కామారెడ్డి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (ఎల్బి) మెదక్ పార్లమెంటు లోని సంగారెడ్డి పఠాన్ చెరువు , నియోజక వర్గం , జహీరాబాద్ పార్లమెంటు లోని జహీరాబాద్, నారాయణఖేడ్ ,అందోల్ , కామారెడ్డి , జుక్కల్ , బాన్సువాడ ,యెల్లారెడ్డి నియోజకవర్గాల ఏ ఆర్ ఓ లు , ఈవీఎం నోడల్ అధికారులు , పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, సహాయ ఎన్నికల ఎక్సపెండెచర్ అధికారులు , అకౌంటింగ్ టీం , ట్రైనింగ్ నోడల్ అధికారులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రుద్ర కన్‌స్ట్రక్షన్‌పై చర్యలు ఏవి..? బిజేపి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ లో ప్రగతి నగర్ నందు రుద్ర కన్స్ట్రక్షన్ పి నవీన్ కవిత అనుచరుడిని అంటూ 17 అపార్ట్మెంట్ల నిర్మాణానికి తప్పుడు బైసర్వే నెంబర్లతో అనుమతులు పొందడమే కాకుండా టీడీఆర్ అనుమతి అంటూ అదనపు అంతస్తుల నిర్మాణం (ఎస్+5), ఇరిగేషన్ నాలా ఎన్ఓసి లేకుండానే నిర్మాణం, రోడ్డు కబ్జా, ప్రతి అపార్ట్మెంట్ సరైన సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం, అన్ని అపార్ట్మెంట్లు కలిపి గేటెడ్ అపార్ట్మెంట్ నిర్మాణంపైచ ర్యలు తీసుకోకపోవడంపై మంగళవారం స్థానికులతో కలిసి బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు ఆకుల సతీష్ నిరసన తెలిపి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పళ్లెంపాటి నవీన్ అనే వ్యక్తి నిజామాబాదులో 500 విల్లా నిర్మాణం నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనుబంధంతో నిజాంపేట్ లో అడ్డదొడ్డంగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందడమే కాకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరించడం వల్లనే ఇలాంటి అక్రమ అంతస్తుల నిర్మాణం పెరిగిపోతుందన్నారు. అపార్ట్మెంట్లు కలిపి గేటెడ్ కమ్యూనిటీ లాగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇరిగేషన్ అనుమతి లేకుండా నాలాపై అపార్ట్మెంట్ల నిర్మాణం, రోడ్డు కబ్జా, ప్లాట్ నెంబర్ ఉన్న తప్పుడు ప్లాట్ నెంబర్ తో బై సర్వే నెంబర్లతో అనుమతులు నిజాంపేట్ కార్పొరేషన్ నుంచి ఇవ్వడంపై ఫిర్యాదు చేసి 20 రోజులు గడిచిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కవిత అనుచరుడని పేరు ఉండడం వల్లనే ఇవన్నీ సాధ్యమయ్యాయని, ఇప్పటికైనా రోడ్డు కబ్జా, ఇరిగేషన్ నాలా ఎన్వోసీ లేకపోవడం, బై సర్వే నెంబర్లతో తప్పుడు అనుమతులు, టిడిఆర్లో అవకతవకలపై అలాగే కవిత అనుచరుడు అయినా పి. నవీన్ కు చెందిన రుద్ర కన్స్ట్రక్షన్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటలిజోల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి, కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు, సీనియర్ నాయకులు హనుమయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# మోతీనగర్‌లో పోలీసులు వాహనాల తనిఖీ




ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. రాబోవు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలను క్షణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ మేరకు మోతీనగర్‌లో ఎస్ఆర్‌నగర్ ఏసీపి వెంకటరమణ ఆద్వర్మంలో ఇన్స్పెక్టర్ వీర శేఖర్, సిబ్బంది మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. కార్లతో పాటు, మెటీరియల్ తరలిస్తున్న వాహనాలను సైతం క్షుణంగా తనిఖీ చేశారు. సరుకుల వివరాలు, బిల్స్, స్కానింగ్ సీల్ తదితర వివరాలను డ్రైవర్లను అడికి తెలుసుకొని అనుమానస్పదంగా ఏమీ లేకపోవడంతో పంపించి వేశారు. బోరబండ కూడలిలో డిటెక్టివ్ ఇన్‌పెక్టర్ భూపాల్ గౌడ్ ఆద్వర్యంలో ద్విచక్ర వాహనాలు అలాగే కార్లను తనిఖీ చేసి సరియైన పత్రాలు లేని వాటిని స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీలో ఎస్సైలు తుల్జారాం నాయక్, నాగుల్ మీర, సిబ్బంది పాల్గొన్నారు.

# నిస్వార్థ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం : కె.యం.ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థ కార్యకర్తలే బలమని, వారందరూ సమిష్టి కృషితో పనిచేస్తే మల్కాజ్గిరి ఎంపీ స్థానాన్ని సులభంగా కైవసం చేసుకోవచ్చని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ అన్నారు. మంగళవారం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నష్టపోతుందని తెలిసినా ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియమ్మదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలలో ఇప్పటికే కొన్నిటిని అమలు చేసి ప్రజల మన్ననలను పొందుతోందని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కృషి చేయాలన్నారు.



# న్యూయార్క్‌లో పేరిణి నాట్య ప్రదర్శనలో పాల్గొన్న తెలంగాణ కళాకారులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26) : న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహా శివరాత్రి, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాస్త్రీయ నృత్యం పేరిణి నాట్యాన్ని మొదటి సారిగా అమెరికా న్యూయార్క్‌లో ప్రదర్శించే అవకాశం కల్పించి పేరిణి నాట్యాన్ని న్యూయార్ట్ టైమ్స్ స్క్వేర్‌లో పరిచయం చేయించిన నైట్టా ప్రెసిడెంట్ వాణి సింగిరికొండకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో గురువు పేరిణి సందీప్ ప్రదర్శనలు ప్రదర్శించి తెలంగాణ ఖ్యాతిని పెంచుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులు కష్టపడి పేరిణి నాట్యాన్ని నేర్చుకొని చిన్న చిన్న ప్రదర్శనలు చేసుకుంటూ దేశ విదేశాల్లో సైతం ప్రదర్శించే స్థాయికి ఎదిగారు. ప్రదర్శనలో పాల్గొన్న వారిలో పేరిణి నాట్య కళాకారులు పేరిణి కిరణ్, పేరిణి రోహిత్, పేరిణి ఇంద్రజ, పేరిణి అభినయ తదితరులు ఉన్నారు.

## కూచిపూడి నాట్య గురువు డా. ఎస్.పి. భారతిని కీర్తి పురస్కారంతో ఘనంగా సత్కరించిన తెలుగు విశ్వ విద్యాలయం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః న్యూఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీలో గత ఏడాది కాలంగా కొనసాగుతూ, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో గత 42 సంవత్సరాలుగా కూచిపూడి నాట్యరంగంలో తనదైన శైలీలో తన ప్రతిభను చాటిచెప్పడమేగాక, ఏందరేందరో కళాకారులను కూచిపూడి నృతంను నేర్పించి, కళాకారుల,కళాభిమానుల హృదయాల్లో చెరగనిముద్రను సంపాదించుకున్న ప్రముఖ కూచిపూడి నాట్య గురువు,కళారత్న- లయన్ డా. ఎస్.పి. భారతిని గత కొన్ని రోజుల క్రితం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంవారు ప్రత్యేకంగా ఆమెను కు “కీర్తి పురస్కారం ” అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జ్యూడిషియ్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్,తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తంగెడ కిషన్‌రావు,యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. భట్టు రమేష్‌ల చేతులమీదుగా నాట్య గురువు,కళా రత్న డా. ఎస్.పి. భారతి తెలుగు యూనివర్సిటీ తరపున “కీర్తి పురస్కారం” అవార్డును అందుకున్నారు. అనంతరం డా. ఎస్.పి. భారతి మాట్లాడుతూ కూచిపూడి నాట్య రంగంలో తనకు 42 సంవత్సరాలు అనుభవం ఉందని, ఈ 42 ఏళ్ళ నాట్య జీవిత మజీలీలో తాను ఎన్నో సమస్యలను ఏదుర్కొని, తాను ఇంతటి స్థాయికి ఏదిగానని, నాట్య రంగంలో ప్రతిభకు తగ్గ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుంచి పురస్కారాలు రాలేనంత మాత్రాన ఏమాత్రం నిరాశకు గురికావద్దని,తనలో దాగిఉన్న ప్రతిభకు ఏప్పటికికైనా తగిన న్యాయం దక్కుతుందని, అందుకు ఉదాహరణయే తనను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంగీత నాటక అకాడమీలో తెలుగు రాష్ట్రాలనుంచి అకాడమీలో ప్రత్యేకంగా సభ్యురాలిగా నియమించిందని ఆమె గుర్తు చేశారు. ఈ అకాడమీలో సభ్యురాలిగా ఏంపిక విషయంలో ఎన్నో పరీక్షలు నిర్వహించారని, తాను అన్ని పరీక్షల్లో నె గ్గడంవల్లనే, ప్రస్తుతం ఈ అకాడమీలో సభ్యురాలిగా కొనసాగుతూ సంగీత నాట్య అకాడమీ పేరు,ప్రతిష్టలను చాటిచెప్పేందుకు ప్రత్యేకంగా తాను నిరాశ,నిస్పృహలో బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్న వయస్సు పైబడిన సగటు కళాకారులనుకల్సి, వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చి,వారి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తున్నానని ఆమె చెప్పారు. తాను నేడు తెలుగు రాష్ట్రంనుంచి ఏకంగా దేశ రాజధాని ఢిల్లీ స్థాయికి చేరడంలో, తనకు నృత్యపు నడకను నేర్పించిన కూచిపూడి నృత్యంకు,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం బృందానికి తాను జీవితాంతం రుణపడి ఉంటానని,యూనివర్సిటీ రుణంను ఏప్పటికి మర్చిపోనని ఆమె చెప్పారు. లాలాగూడ రైల్వే స్టేషన్ వివేక్‌నగర్‌లోని తన నివాసంలో పెండ్యాల నృత్య భారతి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీని స్థాపించి,నేడు ఎంతో మంది కళాకారులకు కూచిపూడి నృత్యాన్ని నేర్పించి, కూచిపూడి నృత్యానికి ప్రాణం పోస్తున్నట్లు డా. ఎస్.పి. భారతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలోని సంగీత నాటక అకాడమీ సభ్యురాలిగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూచిపూడి నాట్య రంగానికి తాను చేస్తున్న కృషిని గుర్తించి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీవారు తనను,కీర్తి పురస్కారం అవార్డుతో సత్కరించినందుకు ప్రత్యేకంగా తెలుగు విశ్వవిద్యాలయంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. ఎస్.పి. భారతి తెలిపారు.

## జియాగూడలోని గౌతమ్ స్కూల్ విద్యార్థులచే జనరల్ ఏలక్షన్స్-2024 ర్యాలీ నిర్వహించిన బల్దియా కార్వాన్ సర్కిల్ ప్రతినిధులు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బల్దియా కార్వాన్ సర్కిల్ యు.సి.డి. సి.డి.ఓ. లలితకుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జియాగూడలోని గౌతమ్ మాడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే జనరల్ ఏలక్షన్స్ -2024 స్వీప్ అక్టివిటీ 5కె రన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ పురవీధులగుండా జియాగూడ కమేళా బై పాస్ రోడ్డువరకు కొనసాగింది. ఈ ర్యాలీలో బల్దియా సర్కిల్ అధికారులు,సానిటేషన్ సిబ్బంది,పాఠశాల టీచర్లు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేన్లు ఎండుతున్నాయి... నీళ్లు ఇవ్వండి

- రైతును ఆదుకునే వారే కరువయ్యారు
- నీళ్లు లేక పొట్టకచ్చిన వరి ఎండిపోతోంది
- వెంకటాయ చెరువు కు నీళ్లు వదిలి పంటలను కాపాడాలి



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: వరి పంట పుట్టకోచ్చిన దశలో నీళ్లులేకఎండిపోతుందని,అయిన పట్టించుకునే వారే కరువయ్యారని, వెంటనే స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు కాలువల ద్వారా నీళ్లను అందజేయాలని పుల్లూరు గ్రామ రైతులు కోరుతున్నారు. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ కెనాల్ ద్వారా తమ ముందు గ్రామమైన బండ చెరువుపల్లి చెరువును నింపడం ద్వారా తమ గ్రామంలోని వెంకటాయ చెరువు లోకి నీళ్లు వస్తాయని, తద్వారా తమ పంటలకు నీరు అందుతుందని, కానీ ఆ చెరువును సగం మాత్రమే నింపి నీళ్లను ఆపివేయడంతో, తమకు చుక్క నీరు కూడా రాలేదని, చెరువు నీళ్లను నమ్ముకుని వేసిన పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. స్థానికంగా ఉన్న అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు కానీ కనీసం రైతుల కష్టాలను పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా స్పందించి సాగునీరు తమ పొలాలకు అందేలా చూడాలని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీష్ రావు చెరువు ను నింపుతానని మాట ఇచ్చారని కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు.

# అలీనగర్ భామనీ కుంటలో అక్రమ నిర్మాణం

## అడ్డుకున్న గ్రామస్థులు



జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం గ్రామపంచాయతీ అల్లీనగర్ గ్రామం లో సర్వే నెం 27 లో గల రైతుల నుండి అసైన్డ్ భూమిని లాక్కొని కొన్ని పరిశ్రమలకు కేటయించిన అధికారులు

ధీనిని అధునుగా చూసుకొని పారిశ్రామిక వర్గాలు భామని కుంటని కబ్జా చేస్తు అక్రమ నిర్మాణాలు చేస్తున పరిశ్రమ వర్గాలు కుంటను అక్రమంగానే ఆక్రమించడం దీనిని గ్రామస్తులు అడ్డుకోవడంతో గ్రామస్తులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు ఏదేమైనా అసైన్డ్ భూములను పరిశ్రమ వర్గాలకు కేటాయించడం ఇప్పటికే అల్లి నగర్ గ్రామంలో విపరీతమైన కాలుష్యంతో అవస్థలు పడుతున్నామని ఇకనైనా పరిశ్రమలకు ఈ భూములను కేటాయించవద్దని అధికారులను కోరారు ఇకమీదటైనా అసైన్డ్ భూములను లాక్కొని పరిశ్రమల కేటాయించకుండా రైతులకే కేటాయించినట్టయితే ఈ కాలుష్య తీవ్రత తగ్గుతుందని గ్రామస్తులు కోరుకుంటున్నారు. కావాలనే కొన్ని పరిశ్రమలు ఈ భూములపై కన్నేసి ఆక్రమించుకొని పరిశ్రమలు ఏర్పాటు చేస్తానందుకు అన్ని రకాల ప్రయత్నాలు నాయకులను అధికారులతో కలిసి గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇకమీదట అసలు భూములను రైతుల నుండి గుంజుకోకుండా రైతులు కేటాయించి భామనుకుంటాను కబ్జా కోరల నుండి కాపాడాలని అల్లినగర్ గ్రామస్తులు కోరారు.

# గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**-ఈనెల 28 లోగా స్పాట్ అడ్మిషన్లు**

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: గ్రూప్ 1,2,3,4, ఎస్ ఎస్. ఎస్.సి ,ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్, ఎస్సై, కానిస్టేబుల్ తదితర రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి ఉద్యోగాల కొరకు టి ఎస్ ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణను అందజేస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని కవిత తెలిపారు. ఇందుకోసం ఈనెల 28 లోగా స్థానిక టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్లో స్పాట్ అడ్మిషన్లు తీసుకోనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9553167760 లో సంప్రదించాలని తెలిపారు.

డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం, పదవ తరగతి, డిగ్రీ, , ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో స్పాట్ అడ్మిషన్లకు రావాలని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

**అదనపు కలెక్టర్ రమేష్ ( స్థానిక సంస్థలు)**




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మంగళ వారం జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ (స్థానిక సంస్థలు) సందర్శించారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణం లో జరుగుతున్నాయని,విద్యార్థులకు అందరికీ అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. త్రాగునీరు, కరెంట్ , మరుగుదొడ్లలో సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనల పడకుండా పరీక్షలు జాగ్రత్తగా రాయాలన్నారు.పరీక్ష రాయడానికి వచ్చేటప్పుడు పరీక్ష అనంతరం ఇంటికి తిరిగే వెళ్లేటప్పుడు జాగ్రత్తగా రావాలని, తల్లిదండ్రులు పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులను పరీక్ష కేంద్రానికి జాగ్రత్తగా పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ర్యాండమైజెషన్ ప్రక్రియ పూర్తి



సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి ; లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ పూర్తి చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో ఎన్ ఐ సి, వి సి హాల్ లో మంగళ వారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించేనీదుకు ప్రిసైడింగ్ అధికారులు ,సహాయ ప్రిసైడింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 8363 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులున్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజా రాణి , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు , డి ఐ ఓ -ఎన్ ఐ సి జి విద్యాసాగర్ , ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాచార సేకరణ పూర్తి చేయాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పంచాయతీ కార్యదర్శులు సమాచార సేకరణ తొందరగా పూర్తి చేసి పంచాయతీ డెవలప్మెంట్ ఇండెక్స్లో అప్లోడ్ చేయాలని ఎంపీడీఓ రఫీఖున్నీసా సూచించారు. మంగళవారం నిర్వహించిన కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్నిశాఖల నుంచి మండలానికి సంబంధించిన సమగ్ర సమాచారిన్ని పూర్తి స్థాయిలో సేకరించాలని సూచించారు. తొందరగా దీనిని సూచించిన వెబ్సైట్లో పొందుపర్చాలన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేకాడుతున్న 15 మంది అరెస్టు

రామచంద్రాపురం మేజర్ న్యూస్ రామచంద్రపురం పట్టణంలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో పేకాడుతున్న 15 మందిని ఎస్వోటీ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు వారి వద్ద నుంచి 60 వేల రూపాయల నగదును పట్టుకోవడం స్వాధీనం చేసుకోవడం వారిని రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.

# భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితం

## ఆతిథ్య ఉపన్యాసంలో ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ – త్రిపుర రైతులపై పుస్తకావిష్కరణ



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; భారతదేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, వ్యవసాయ వర్గ సంబంధాలపై చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని డాక్టర్ మధుర స్వామినాథన్ అన్నారు. బెంగళూరులోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్, ఆర్థిక విశ్లేషణ విభాగాధిపతి అయిన ఆమె మంగళవారం 'సమకాలీన భారతదేశంలో వ్యవసాయ సంబంధాలు' అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్లోని సోషియాలజీ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె తమిళనాడులో గమనించిన మార్పులను ప్రస్తావిస్తూ, గ్రామీణ భారతదేశంలోని వ్యవసాయ సంబంధాల సంక్లిష్ట, స్వభావంపై ఉపన్యసించారు.



మనదేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భూస్వాములు, రైతులు, వ్యవసాయ కార్మికులతో సహా వివిధ తరగతులను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. స్థానిక వైవిధ్యాలను, చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాలన్నారు. గ్రామీణ రుణం, భూమి యాజమాన్యం, గ్రామీణ భారతంపై పెట్టుబడిదారీ విధానం వంటి సమస్యలను ఆమె వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు సంధించిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. ఈ సందర్భంగా, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ రచించిన 'ట్రైబ్ క్లాస్ లింకేజ్: త్రిపురలోని రైతాంగ ఉద్యమ చరిత్ర, రాజకీయాలు' అనే పుస్తకాన్ని డాక్టర్ స్వామినాథన్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం త్రిపురలోని గిరిజన జనాభాలో వ్యవసాయ వర్గ సంబంధాల అభివృద్ధికి సంబంధించిన చారిత్రక అధ్యాయనాన్ని నివరిస్తుంది. డాక్టర్ ఖాన్ తన పరిశోధనా ప్రయాణం, ఈ పుస్తకాన్ని రచించడంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేశారు. డాక్టర్ రోమా వందన సమర్పణతో ఈ అతిథ్య ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.

# సి.ఎస్.ఆర్ నిధులతో అభాగ్యులకు చేయుత

## విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ..!



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; సి.ఎస్.ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధే కాకుండా నిరుపేదలకు అపన్న హస్తాన్ని అందించడానికి పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు రావడం ఎంతో హర్షించదగిన విషయం. మంగళవారం జేకే పెన్నార్ పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ ఆవరణలో డిఆర్డిఏ అధికారులతో కలిసి ఆరుగురు అభాగ్యులకు పిండి గిర్నీలు అందజేసి జీవనోపాధి మార్గాన్ని చూపించారు. అంతేకాకుండా విద్యార్థినిలకు సుమారు 70 సైకిళ్లను పంపిణీ చేశారు.నిజమైన లబ్దిదారులను ఆదుకోవడానికి సి.ఎస్.ఆర్ నిధులను వినియోగిస్తామని డిఆర్డిఏ అధికారులు తెలిపారు. ఇప్పటికే విద్య,వైద్యం, పర్యావరణం ఉపాధి అవకాశాలలకు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. బాలికలు విద్యాభ్యాసంలో ముందుండాలన్న ఉద్దేశంతో వారికి చేయూతనిచ్చే విధంగా 70 సైకిల్ పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అధికారులు,జెకె పెన్నార్ పరిశ్రమ అధికారులు,పటాన్చెరు సీ.ఐ ప్రవీణ్ రెడ్డి,మండల విద్యాధికారి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ హక్కుల పథకాలు నాయకత్వ లక్షణాల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

## డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



రాయపోల్ మేజర్ న్యూస్: అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ భారత రాజ్యాంగం హక్కులు చట్టాలు,సంక్షేమం పథకాలు నాయకత్వ లక్షణాల పై దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరాడు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ మంగళవారం నాడు రాయపోల్ మండల్ అనాజిపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలతో కలిసి నేడు జరగబోయే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం భారత రాజ్యాంగ హక్కులు చట్టాలు సంక్షేమ పథకాల నాయకత్వ లక్షణాలపై బుధవారం అనగా నేడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు కు వచ్చి ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ను ఆధార్ కార్డు లింక్ ను ఉపసంహరించుకోవాలని పాత విధానాన్ని కొనసాగించాలని,అలాగే మూడు నెలల నుండి ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు ఇంతవరకు కూలీల ఖాతాలో రని నయా పైస అని అన్నాడు, నేడు జరగబోయే ఈ సదస్సుకు ఉపాధి హామీ కూలీలు అత్యధికంగా వచ్చి ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని కోరాడు,సదస్సుకు మహిళా నాయకురాలు శ్రామిక కూలీలు పెద్ద సంఖ్యలో వచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో అనాజిపూర్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం..!

## దట్టంగా అలుముకున్న పొగ..!

# భారీగా ఆస్తి నష్టం..!






పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఎన్విరో వేస్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ అనే పరిశ్రమంలో మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.ఎన్విరో వేస్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ పరిశ్రమలో పాశమైలారం పారిశ్రామిక వాడలోని పరిశ్రమల్లో వృధా మెటీరియల్స్ సేకరించి రీసైక్లింగ్ నిర్వహిస్తారు. నా పరిశ్రమలో వేస్టేజ్ మెటీరియల్స్ భారీ స్థాయిలో ఉండడంతో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం సంభవించి దట్టమైన పొగలు అలుముకున్నాయి. అప్రమత్తమైన పరిశ్రమ సిబ్బంది అక్కడి నుంచి తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయిందీ సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నాలుగు అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపులోకి తెచ్చారు.అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది.విషయం తెలిసిన వెంటనే పి.సి.బి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఐలా సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని నష్ట నివారణ చర్యలు చేపట్టారు.



# మొదటి విడుత ర్యానీడమైజేషన్ ప్రక్రియ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏం.మనుచౌదరి

సిద్దిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికలు 2024 పోలింగ్ సిబ్బంది మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు ఎం.మనుచౌదరి. పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ లోక్ సభ ఎన్నికలు 2024 పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను మంగళ వారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఇతర పోలింగ్ అధికారులు, 1009 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 4940 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో 1235 మంది ప్రిసైడింగ్ అధికారులు,1235మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2470 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారని అన్నారు.

ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి ఆయా శాఖల ద్వారా సమాచారం అందించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రెహమాన్, ఈడీఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతునవుతా పార్లమెంట్‌కు పంపించండి

## పట్నం సునీతా మహేందర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతున్నవుతానని, మహిళగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత రెడ్డి ఆధ్వర్యంలో బి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కోసం కృషిచేస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శనంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఓ ఇంటిని మహిళా ఎంత చక్కబెడుతుందో 15 సంవత్సరాల ప్రజా జీవితం అనుభవంతో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజాయితీగల సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలువునిచ్చారు. విద్యావంతులు, మహిళలు, వ్యాపారులు కార్మికులు, రైతులు సునీతారెడ్డి లాంటి నాయకురాలని గెలుపించుకుంటే ఎప్పటికి అందుబాటులో ఉంటారని అన్నారు. ఒక మహిళను అభ్యర్థిగా నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి, గెలిపించి మహిళాశక్తి ని నిరూపించలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిజమైన లబ్దిదారులకు సక్రమంగా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డి గెలవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి,టిపిసిసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కే యం ప్రతాప్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీ, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాళ్ళు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వ పథకాలకు ఆకర్షతులై బిజెపిలోకి భారీగా చేరికలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కేంద్రప్రభుత్వ పథకాలకు ఆకర్షతులై భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరుతున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, కేంద్రంలో మరోసారి బిజెపి సర్కార్ రావడం ఖాయమని మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం మల్లంపేట్ లోని ఎస్ఎంఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట 21 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు బీజేపీ పార్టీలో చేరారు. మల్లంపేట్ 21 వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండిగూడెం గణేష్, గాండ్ల బాలరాజు, కొండా శ్రీకాంత్ మరో 200 మంది బీజేపీ లో చేరగా, వారికి ఈటల రాజేందర్, కూన శ్రీశైలం గౌడ్ కమలం కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డా.ఎస్ మల్లారెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, కౌన్సిలర్ రాజిరెడ్డి, మల్లేష్ యాదవ్, గోనె మల్లారెడ్డి, అతిష్ బాబు, నర్సింగ రావ్, శ్రీనివాస్ గౌడ్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ హోమ్ స్కూల్ పిల్లలతో హోలీని జరుపుకున్న ప్లాట్‌ఫామ్ 65 రెస్టారెంట్




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని అతిపెద్ద టాయ్-ట్రైన్-నేపథ్య రెస్టారెంట్ అయిన ప్లాట్ఫామ్ 65, ఆదరణ హోమ్ స్కూల్ పిల్లలతో రంగుల పండుగ హోలీ జరుపుకుంది. ఈ వేడుక ఉత్సాహభరితమైన రంగులు రుచికరమైన ఆహారంతో నిండిపోయింది. సమాజానికి వీలైనంత సంతోషాన్ని పంచాలనే రెస్టారెంట్ యొక్క నిబద్ధత ను ఈ కార్యక్రమం తెలియజేస్తుంది. ఆదరణ హోమ్ స్కూల్,అనాథ నిరుపేద పిల్లలకు ఆహారం, బట్టలు,ఆశ్రయం విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తుంది. ఈ ఉత్సవంలో , ప్లాట్ఫామ్ 65 ప్రతినిధులు ఆదరణ హోమ్ స్కూల్లోని పిల్లలు సిబ్బందితో కలిసి హోలీ ఉత్సాహంలో భాగంగా రంగులతో ఆడుకుంటూ, రెస్టారెంట్ ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాన్ని ఆస్వాదించారు. ప్లాట్ఫామ్ 65 జనరల్ మేనేజర్ శ్రీకాంత్ బి నేతృత్వంలో.. కమ్యూనిటీకి తిరిగి ఇవ్వడం అవసరమైన వారికి మద్దతు ఇవ్వడం కోసం రెస్టారెంట్ కొనసాగిస్తున్న నిబద్ధతను ఈ కార్యక్రమం నొక్కి చెబుతుంది. దిల్సుఖ్నగర్లోని ప్లాట్ఫామ్ 65 బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాల శ్రీనివాసరావు తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఆదరణ హోమ్లోని పిల్లలతో కలిసి హోలీ జరుపుకున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నాం అన్నారు. రంగులతో ఆడుకుంటూ, ఆహారాన్ని ఆస్వాదించిన చిన్నారుల ముఖాల్లో ఆనందాన్ని చూశాము. ఇది నిజంగా హృదయాన్ని కదిలించింది. మేము సమాజ సేవ యొక్క ప్రాముఖ్యత ను విశ్వసిస్తాము, ఈ వేడుక చిన్నది అయినప్పటికీ మాకు ఆనందాన్ని పంచడానికి ఒక అర్థవంతమైన మార్గం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాట్ఫామ్ 65 ,మేనేజింగ్ డైరెక్టర్ ,వ్యవస్థాపకుడు సద్గుణ్ పాథా మాట్లాడుతూ, ప్లాట్ఫామ్ 65 రెస్టారెంట్లో, మేము అసాధారణ మైన జ్ఞాపకాలను సృష్టించడానికి ప్రాధాన్య తనిస్తా మని తెలిపారు. మా చుట్టూ ఉన్న సమాజానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంటాము. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను రూపొంది ంచడం కొరకు మేము ఎదురుచూస్తున్నా మని అన్నారు.ప్లాట్ఫామ్ 65 దాని వినూత్న భావనకు ప్రసిద్ధి చెందింది, ఇక్కడ భోజన ప్రియులు చిన్న రైళ్ల ద్వారా అందించబడే వారి భోజనాన్ని ఆస్వాదిస్తారు, ఇది పిల్లలకుయువకుల ను హృదయపూర్వకంగా ఆకర్షించే ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తోంది. ప్లాట్ఫామ్ 65 రెస్టారెంట్ భారతదేశంలోని అతిపెద్ద టాయ్ ట్రైన్-నేపథ్య రెస్టారెంట్, రెస్టారెంట్ గుండా నడిచే సంతోషకరమైన బొమ్మ రైలుతో ప్రత్యేకమైన భోజన అనుభవాన్ని అందిస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో 11 శాఖలతో, ప్లాట్ఫామ్ 65 దాని కస్టమర్లకు చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించడానికి కట్టుబడి ఉంది, మంచి ఆహారాన్ని ఉల్లాసభరితమైన వాతావరణంతో మిళితం చేస్తుంది అన్నారు.

# స్కోలియోసిస్ జేసులో అరీట్ హాస్పిటల్స్ మల్టీడిసిప్లినరీ ఇంటర్వెన్షన్



మాదాపూర్,మేజర్ న్యూస్ : స్కోలియోసిస్, విన్నముక యొక్క చిక్షత, భారతదేశంలోని జనాభాలో దాదాపు 7-10% మందిని ప్రభావితం చేస్తుంది. ఈ పరిస్థితి, ప్రబలంగా ఉన్నప్పటికీ, ముఖ్యంగా పిల్లలలో నడవడం. ఎత్తడు మరియు వ్యాయామం చేయడం వంటి రోజువారి కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. వన్నెముక శస్త్రచికిత్సలో ఇటీవలి పుదేగతులు అనేక సందర్భాల్లో విజయవంతమైన చికిత్స ఎంపికలను అందించాయి.ఇవి వివరసంలో, తీవ్రమైన స్కోలియోసిస్ మరియు న్యూరోపై లైప్ ఉన్న 12 ఏళ్ల బాలిక బహుళ సంక్లిష్టతలు ( మరియు నిబడి సమస్యల కారణంగా వైద్య బృందానికి ఒక ప్రత్యేకమైన సవాలును అందించింది. ఈ యువతి పరిస్థితి తీవ్రంగా శ్రీణించింది ఆమె శ్వాసం మరియు హాయిగా తిన సామర్థ్యాన్ని ప్రభావితం చేసింది మరియు ఆమె రోజువారీ పనులకు ఆటుకల కలిగిస్తుంది. సంబంధిత రిస్కీల కారణంగా చాలా మంది సర్జన్లు ఆమె కేసును తిరస్కరించారు. అయితే అరీ హాస్పిటల్సేలో, వెన్నముక శస్త్రచికిత్సా విభాగం హెచ్.ఓ.డి. డాక్టర్ వెంకట రామకృష్ణ. టి. పితృత్వంలోని మల్టీడిసిప్లినరీ బృందం సవాలును ఎదుర్కొంది



కాప్రా,మేజర్ న్యూస్. గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏఎస్ రావు నగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తులసీ కృష్ణవేణి(45) మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీఎస్ యుటిఎఫ్, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పి. చంద్రశేఖర్ రావు, జి.కృష్ణ, ఎం.కృష్ణమూర్తి, గొట్టే కనకయ్య, శ్రీధర్, యాదగిరి,లలిత, కవిత, సులోచన, శేఖర్, నిరంజనీ, శ్రీదేవి,లక్ష్మినరసమ్మ, అన్నపూర్ణ, శరత్కల తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతరాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. జనగామ జిల్లా బచన్నపేట మండలం కొన్నే గ్రామంలో తులసీ కృష్ణవేణి ఉపాధ్యాయురాలుగా పనిచేశారు.

## సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..
## సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రదానం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 31వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది .1500 పాఠశాలల నుండి 1,00,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.దేశ వ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 31వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 16 మందికి గోల్డ్ మెడల్స్, 16 మంది ర్యాంకర్స్ కి 396 డిస్ట్రిక్ ర్యాంకర్స్ కి, 8 మంది కి ఛత్రలయా పురస్కార్ అవార్డ్స్, 8 మందికి గురు బ్రహ్మ అవార్డ్స్, రాష్ట్ర స్థాయి మెడల్స్ మరియు జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యార్థులకు శ్రీసత్యసాయి నిగమాగమంలో అవార్డులు ప్రదానం చేయనున్నారు అని సూచిరిండియా ఫౌండేషన్ నిర్వహకులు లయన్ కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డా. జి. సతీష్ రెడ్డి,రక్షా మంత్రికి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, సెక్రటరీ డిడి (ఆర్ అండ్ డి )), ఛైర్మన్ డిఆర్డిఓ,ఎచ్ఈ నికోలాయ్ హ్రిస్టోవ్ యాంకోవ్, భారతదేశానికి రిపబ్లిక్ ఆఫ్ బల్గేరియాఅంబాసిడర్ అసాధారణ ప్లీనిపోటెన్షియరీ,చంద్రబోస్ ఆస్కార్ అవార్డు గ్రహీత, టాలీవుడ్ గీత రచయిత గాయకుడు పాల్గొనున్నారు.

# నీటి వృధాను అరికడదాం - నీటి పొదుపును పాటిద్దాం

## - సీడ్ స్వచ్ఛంద సంస్థచే - శ్రీ చైతన్య స్కూల్‌లో అవగాహన సదస్సు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి సహకారంతో ఐక్య రాజ్యసమితి సుస్తిర అభివృద్ధి లక్ష్యం - 6 ప్రకారం నీటి సంరక్షణ, వినియోగం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజ్‌గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో నీటి వృధా జరుగకుండాచూస్తు కాలనీల్లో వాన నీటి సంరక్షణ కోసం ఇంటింట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టే విధంగా విద్యార్దులు తమ తల్లిదండ్రులకు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా సంరక్షణ చేస్తామని పిల్లకు చెపుతూ తమ పాఠశాల ఆవరణలో ఉన్న ఇంకుడు గుంత పునర్మిర్మాణం చేపట్టారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగబ్రహ్మాచారి మాట్లాడుతూ గత సంవత్సరం వర్షపాతం తక్కువ అవ్వడంతో ఈ వేసవిలో నీటి కొరతకు అనుకూలంగా మారందని, అందుకోసం వాన నీటిని వడిపి పట్టి ప్రతి కాలనీలో ఇంటింట ఇంకుడుగుంతలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. దీని కొరకు సీడ్ స్వచ్ఛంద సంస్థ నీటి సంరక్షణ వినియోగంపై అవగాహనా కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. కాలనీలో ఎండి పోయిన బోర్లు ఉంటె వాటికి సమాంతరంగా ఇంజక్షన్ బోర్ వేస్తే నీటి మట్టం పెరిగి కొరతను తట్టుకోవచ్చని తెలిపారు. డివిజన్ 10 బి మేనేజర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ నీటిని కృష్ణ గోదావరి బేసిన్ నుండి తేవడానికి 8 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారని అంత వ్యయ ప్రయాసాలతో నీటిని తీసుకొస్తున్న తరుణంలో నీటిని కార్లు కడగడానికి, బైక్స్ కడగడం నీటిని వృధా చేయడమే అవుతుందని అందుకోసం కాలనీల వాసులు వేసవిలో నీటి పొదుపు పాటించాలన్నారు. కాలనీల వాసులకు ఎలాంటి నీటి కొరత రాకుండాచూస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌నగర్ దేవాలయం పక్కన ఉన్న ఇంకుడు గుంత పూడిక తీసి పునరుద్దరణ చేయడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడ్ ఎన్జీఓ సిబ్బంది శ్రీధర్, లోకేష్‌లు పాల్గొనగా కాలనీ వాసులతో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు.

# పిల్లలలో రుమాటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తున్న అంకుర హాస్పిటల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సాధారణ అపోహలు ఉన్నప్పటికీ, రుమటాలాజికల్ వ్యాధులు పిల్లలను కూడా ప్రభావితం చేస్తాయి, వారి కీళ్ళు, కండరాలు, చర్మం మరియు అంతర్గత అవయవాలపై కూడా ప్రభావం చూపుతాయి. అయితే, భారతదేశంలో, ఈ సమస్యపై అవగాహన లోపం ఎక్కువగా ఉంది. పాశ్చాత్య దేశాలలో, అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం 1/1000 నుండి 4/1000 వరకు పిల్లలకు ఈ సమస్య ఉన్నట్లు సూచిస్తున్నాయి, భారతదేశంలో, ఎపిడెమియోలాజికల్ డేటా కొరత ఉంది. అయినప్పటికీ, దాదాపు 1.3 మిలియన్ల మంది పిల్లలు జువెనైల్ ఇడియోపతిక్ ఆర్థరైటిస్ మరియు 200,000 మంది సిస్టమిక్ లూపస్ ఎరిథెమాటోసస్ తో బాధపడుతున్నారని అంచనాలు సూచిస్తున్నాయి.చాలా వరకూ పరిస్థితులు పెద్దవారిని కూడా ప్రభావితం చేస్తున్నప్పటికీ, రుమాటిక్ వ్యాధులతో బాధపడుతున్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం. చికిత్సకు ఈ రోగుల ప్రత్యేక అవసరాలను అర్థం చేసుకునే పీడియాట్రిక్ రుమటాలజీ నిపుణుల నైపుణ్యం అవసరం. దురదృష్టవశాత్తూ, భారతదేశంలో, అవగాహన లేకపోవడం వల్ల కోలుకోలేని నష్టం ఇప్పటికే సంభవించిన తర్వాత రోగ నిర్ధారణలు తరచుగా జరుగుతున్నాయి. ఈ ఆలస్యమైన రోగనిర్ధారణ, యువ రోగులకు అధ్వాన్నమైన ఫలితాలకు దారితీస్తుంది, వారి పెరుగుదలను ప్రభావితం చేస్తుంది మరియు శాశ్వతంగా కీళ్లు లేదా అవయవ నష్టాన్ని కలిగిస్తుంది.ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చైల్డ్ లో పీడియాట్రిక్ రుమటాలజిస్ట్ మరియు ఇమ్యునాలజిస్ట్ డాక్టర్ అంజని గుమ్మడి, ఉమెన్ అండ్ చిల్డ్రన్‌లో మెడికల్ డైరెక్టర్ మరియు సీనియర్ శిశువైద్యుడు డాక్టర్ కె.కె. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు సాధారణ జీవితానికి దగ్గరయ్యేలా చేయడంలో ముందస్తు రోగ నిర్ధారణ మరియు సత్వర చికిత్స యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఆమె మాట్లాడుతూ , పిల్లలలో రుమాటిక్ వ్యాధుల బలహీనతను తగ్గించడానికి ఏకైక మార్గం నిపుణులచే సత్వర రోగనిర్ధారణ మరియు సత్వర చికిత్స, ఇది పిల్లలు దాదాపు సాధారణ జీవితాలను గడపడానికి అనుమతిస్తుంది. అలాగే, ఈ వ్యాధి ప్రగతిశీలం కావటం చేత ఈ పిల్లలకు పీడియాట్రిక్ రుమటాలజిస్ట్‌లచే నిశిత పర్యవేక్షణ అవసరం అని అన్నారు.

# నార్డ్ ఆంగ్లియా కాన్ఫరెన్స్‌లో 'ఓక్రిడ్జ్' ఉపాధ్యాయులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్యా ప్రమాణాలు పెంపొందించడం, వినూత్న బోధనా పద్ధతులను అన్వేషించడం కోసం వియత్నాంలోని హనోయిలో ఇటీవల జరిగిన నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ టీచింగ్ అండ్ లెర్నింగ్ కాన్ఫరెన్స్‌లో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బాచుపల్లి (ఓఐఎస్బీ) ఫ్యాకల్టీ ప్రముఖ పాత్ర పోషించారు. ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఈవెంట్‌కు పదిహేను దేశాల నుంచి రెండు వందల మందికి పైగా విద్యావేత్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, ఆలోచనా నాయకులు, అభ్యాసకులు సాంకేతికత ఏకీకరణ, విచారణ ఆధారిత అభ్యాస వాతావరణాలు పెంపొందించడంపై చర్చించారు. ఈ వర్క్‌షాప్‌లో అత్యాధునిక పద్ధతులపై మాట్లాడారు. ఈ ప్రపంచంలో విద్యార్థులను సక్సెస్ చేయడానికి పాఠ్యాంశాల్లో విభిన్న దృఎక్కోణాల ప్రాముఖ్యతపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్‌పై వ్యాఖ్యాతగా ఉన్నారు. బోధన, అభ్యాసం, స్కూల్ అడ్మినిస్ట్రేషన్లో విప్లవాత్మకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యాన్ని చెప్పారు. టెక్నాలజీ అనేది అధ్యాపకులను ఎలా శక్తివంతం చేస్తుందో వివరించారు.

డిడిలు కట్టి అప్పల పాలైన గొల్ల, కురుమలు

# తక్షణమే గొర్రెల పంపిణీని చేపట్టాలి

## ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గొల్ల,కురుమలను మోసం చేశాడని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీ చేస్తామన్న మాటను తుంగలో తొక్కారన్నారు. గొల్ల కురుమలు డీడీల కోసం అప్పులు తెచ్చి, డీడీలు కట్టారని, డీడీలు తీసి ఏండ్లు గడుస్తున్నా కూడా గొల్ల కురుమల లబ్దిదారులకు గొర్రెల పంపిణీ నేటికి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చే శారు. లేని పక్షంలో డీడీలు కట్టిన లబ్దిదారుల ఖాతాలో వడ్డీతో సహా చెల్లించేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు కూడా మంత్రి పదవిలో చోటు కల్పించలేదని, కనీసం నామినేటెడ్ పదవుల్లో కూడా గొల్ల, కురుమలకు చోటు కల్పించలేదన్నారు. గొల్ల, కురుమలకు న్యాయం జరగని పక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భంగుపాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

# కార్యకర్తలు, పన్నా ప్రముఖ్‌ల కష్టం ద్వారా గెలిస్తే సంతోషం

## చేవెళ్ల బిజెపి అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పూడూరు మండలం, మన్నేగూడ గ్రామంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పూడూరు మండలంలో ఉన్న ప్రతి గ్రామం 5 సార్లు తిరిగిన, ఇప్పుడు ఉన్న కనీసం ఒక్క సారైనా వచ్చిండా అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు పార్టీ కోపం మీద వేసినారు తప్ప ప్రేమతో కాదు. ఇప్పుడు బిజెపి పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉంది. కాబట్టి కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలి అని అన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన రంజిత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల యొక్క కష్ట సుఖాలు ఎట్లా తెలుస్తాయి. నేను ఇక్కడ పుట్టిన, పెరిగిన, మీతోనే ఉంటా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే .. రత్నం, మండల అధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మల్లేష్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు వివేక్ రెడ్డి, యువ నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, మహిళా మోర్చా నాయకురాలు మాధవి మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవు సిపి అనురాధ

## ఐటి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజలు, యువకులు, ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఫోటోలు మార్ఫించేస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, పోస్టులు పెట్టవద్దని, అలా పెట్టిన వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని సిపి అనురాధ మంగళ వారం రోజున పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు.ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐ టి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ కంట్రోల్ రూమ్ వాట్సప్ నెంబర్ కు 8712667100 తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత వారి యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని, సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు.

# నెహ్రూ యువ కేంద్ర అధ్వర్యంలో ఓటు అవగాహన, ప్రతిజ్ఞ




మద్దూర్/మేజర్ న్యూస్ : దేశ ప్రగతికి యువతే రథసారథులని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండాలని యువజన సంఘాల నాయకులు మనోజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటుతోనే సుపరిపాలన సాధ్యపడుతుందని అన్నారు. ఓటుతోనే యువత భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఐదేళ్లు మనల్ని పాలించే సమర్థవంతమైన నాయకుని అలోచించుకొని సరైన తీర్పు ఇవ్వాలని సూచించారు. ఓటే కదా అని నిర్లక్ష్యం చూపిస్తే ప్రశ్నించే హక్కు కోల్పోతామన్నారు. ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 100 శాతం ఓటు శాతం పెరగాలని , ఓటు హక్కు ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు .పార్లమెంట్ ఎన్నికలలో తమ ప్రాథమిక ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బాయికాడి లక్ష్మణ్ ,నైపుణ్య ఆర్గనైజేషన్ బాధ్యులు ఐలయ్య. కమ్మ శ్రీనివాస్ గొట్టం రవి ,చంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



మద్దూర్/దూళ్మిట్ట, మేజర్ న్యూస్ : మండలంలోని కొండాపూర్ గ్రామానికి గతంలో నడిచిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కొండాపూర్ గ్రామస్తులు హుస్నాబాద్ డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉదయం సాయంత్రం వేళలో గతంలో కొండాపూర్ గ్రామానికి హుస్నాబాద్ డిపో నుంచి నడిచిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఉమ్మడి కొండాపూర్ గ్రామం నుండి విద్యార్థులు కళాశాలలకు రైతులు ప్రజలు నిత్య అవసరాలత్య హుస్నాబాద్ పట్టణ కేంద్రానికి వెళ్తారని హుస్నాబాద్ డిపో నుంచి గతంలో నడిచిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించి ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ ప్రజలు ధరావత్ దీప్లా నాయక్, కోహెడ భీమయ్య, ధరావత్ అనిత, చిలుక చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నగదు పట్టుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందనీ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని నంగునూరు మండలం ఎఫ్.ఎస్.టి. (ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం) ఎంపీడీవో హరిప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి, కానిస్టేబుళ్లు పరశురాములు, రాజు, విధి నిర్వహణలో భాగంగా ముంద్రాయి, వెంకటాపూర్ రోడ్ లో మంగళ వారం రోజున వాహనాలు తనిఖీ చేయుచుండగా రేసు బాలమల్లు, గ్రామం ఆకునూరు, మండలం చేర్యాల అతను తన యొక్క కారులో ఎలాంటి అధారాలు లేకుండా 2,33,900 తీసుకొని వెళ్ళుచుండగా పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. అట్టి డబ్బులను కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో డిపాజిట్ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.సదరు వ్యక్తి కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ అధికారులకు ఆధారాలు చూపించి డబ్బులు రిలీజ్ చేయించుకోవచ్చని వారు అన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం గ్రామ వాసులు శీనంగారం నర్సమ్మ,ఈదిగని రాజు భార్య భూమిక మరణించిన విషయాన్ని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లగా రెండు కుటుంబాలకు 5,000 చొప్పున 10,000 రూపాయలు ఆర్థిక సాహయం అందించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆర్థిక సాహయం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎంపీపీ రవీందర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# తమ ఆస్తిలో వాటా అడిగినందుకు చంపుతానని బెదిరింపులు

## బెదిరింపులకు పాల్పడిన ఓ కాంగ్రెస్ నేత ప్రాణహాని ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలో రాజ్ గోపాల్ అనే వ్యక్తి తో తమకు ప్రాణహాని ఉందని బంగారుగళ్ల సుజాత పోలీసులకు పిర్యాదు చేశారు. బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని సర్వే నెంబర్ 251,252 లో గల భూమి అనువంశికము ద్వారా తమకు చెందుతుందని ఆమె పిర్యాదు లో పేర్కొన్నారు.తమ కుటుంబ పెద్దలు అయిన బంగరుగళ్ల రామయ్య తండ్రి పోచయ్య నుండి శంకరయ్య ,జీతయ్య ఇద్దరు బాగస్తులుండగా తమ బాగం విభజన చేయకుండా జీతయ్య కుమారుడు రాజగోపాల్ అడ్డుపడుతున్నారని గతంలో రెవెన్యూ వ్యవస్థలో పనిచేసేటప్పుడు రాజగోపాల్ తనకు అనుకూలంగా రికార్డులు మార్పు చేసి ఆయన పేరు మీద ధరణి లో మార్చడం జరిగిందని దీంతో తాము కోర్టు ను ఆశ్రయించినట్లు తెలిపారు.చట్టానికి విరుద్ధంగా సదరు భూమి లో బొల్లారం పురపాలక సంఘం అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేస్తున్నారని ఈ విషయం పై ప్రశ్నించగా రాజగోపాల్ బెదిరింపులకు పాల్పడినట్లు, రాజగోపాల్ తో పాటు వారి కుటుంబం తో తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించి పిర్యాదు లో బంగారు గల్ల సుజాత పేర్కొన్నారు.పోలీసులకు పిర్యాదు చేసి నెల రోజుల అవుతున్నా తమకు న్యాయం జరగలేదని మీడియా ఎదుట ఆమె వాపోయారు.

# దొంగతనం కేసులో... వ్యక్తి రిమాండ్

మద్దూర్/మేజర్ న్యూస్ : దొంగతనం కేసులో ఒకరిని రిమాండ్ చేసినట్లు మద్దూర్ ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎల్పిన వివరాల ప్రకారం గత నెల దూళ్మిట్ట మండలంలో లింగాపూర్ గ్రామానికి చెందిన ముక్క కనకయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో బీరువా తాళాలు పగలగొట్టి మూడు తులాల బంగారం 20వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. దీంతో బాధితుడి ఫిర్యాదుతో విచారణ చేపట్టగా అదే గ్రామానికి చెందిన పాత నేరస్తుడైన ముక్క రమేష్ నేరం తానే చేశాడని ఒప్పుకున్నట్లు తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి కరీంనగర్ జైలుకు రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.